## రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం : మల్లు భట్టి విక్రమార్క




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

## సావిత్రి బాయి పూలేకు సీఎం రేవంత్ రెడ్డి నివాళి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 06 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 04 జనవరి 2025



# కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ

**హైదరాబాద్,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇటీవల దాన కిశోర్‌ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

- కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్ని : ప్రధాని మోదీ







## నటుడు అల్లు అర్జున్‌కు ఊరట

- సంధ్యా థియేటర్ ఘటనలో రెగ్యులర్ బెయిల్ మంజూరు

# గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కాగా మంచినీటి వ్యవస్థ

- రాబోయే 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్లాన్
- ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ సౌకర్యం
- పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రణాళికలు
- జలమండలి బోర్డు సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం



**హైదరాబాద్, 3(పిసిడబ్ల్యూ న్యూస్):** 2050 నాటికి పెరిగే జనాభా అవసరాలకు తగినట్టుగా హైద రాబాద్ మహానగర మంచినీటి సరఫరాకు మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించా రు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి అధ్యక్షతన హైదరాబాద్ జలమండలి బోర్డు తొలి సమావేశం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగింది. తాగునీటితో పాటు భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా సివరేజీ ప్రణాళికను రూపొందించడంలో ఏజెన్సీలు,

వివరాలు 2లో

## ఇది ప్రజా ప్రభుత్వం కాదు..

# కోతల ప్రభుత్వం

- రైతు భరోసాపై మరోమారు మోసం చేసే యత్నం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం రైతుల నుండి దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టి? రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది

వివరాలు 2లో




## ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధి

- నుమాయిష్ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

## బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా

# మంత్రి శ్రీధర్ బాబు

- క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక ఉందని వెల్లడి
- క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు

**హైదరాబాద్,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తమ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళి కలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీఎం క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి



శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పులెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లా డుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని

వివరాలు 2లో

# మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

- రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు




**న్యూఢిల్లీ,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం..

వివరాలు 2లో

# మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే స్ఫూర్తి

- కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి
- జ్యోతిబా పూలే జయంతి అంటే ఆడబిడ్డల పండుగ : ఎంఎల్‌సీ కవిత



**హైదరాబాద్,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలం దరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. "సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు, కానీ భారతదేశంలో కులాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే

వివరాలు 2లో

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

- ఆదిలాబాద్‌లో 7.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత



**హైదరాబాద్,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు

వివరాలు 2లో

# నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

**- కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నీ : ప్రధాని మోడీ**



**న్యూఢిల్లీ,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

# నటుడు అల్లు అర్జున్‌కు ఊరట

**- సంధ్యా థియేటర్ ఘటనలో రెగ్యులర్ బెయిల్ మంజూరు**



**హైదరాబాద్,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**సినీనటుడు అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియగా.. నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. రూ.50వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది.'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు.మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

# మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.




# గ్రేటర్ హైదరాబాద్‌లో పక్కగా మంచినీటి వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయిం చాలని ముఖ్యమంత్రి చెప్పారు.ప్రస్తుతం హైదరాబాద్ మహానగ రంలో జనాభాకు సరిపడే విధంగా తాగునీటి సరఫరా చేస్తున్నామని, నీటి సరఫరాకు నగరంలో మొత్తం 9.800 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లతో నీటి సరఫరా చేస్తు న్నట్టు సమావేశంలో అధికారులు వివ రించారు. నగరానికి మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి నీటి సరఫరా జరుగుతుండగా, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తరలించి ఉస్మాన్‌సాగర్ , హిమాయత్‌సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు సంబంధించి కన్సల్టెన్సీ ఇచ్చిన నివేదిక ఆధారంగా నీటి లభ్యత, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టి లో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే గోదావరి ఫేజ్-2 తాగునీటి సరఫరా ప్రాజెక్టు ను చేపట్టాలని నిర్ణయిం చారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవ సరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తరలించేలా మార్పులకు ఆమోదం తెలిపారు.హైదరాబాద్ జలమం డలి ఆదాయ వ్యయాల నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వా రా వివరించగా,జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అం దుకు అనుసరించాల్సిన విధానా లను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. జల మండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూ ర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నా యాలను ఎంచుకోవాలని ముఖ్య మంత్రి సూచించారు.అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్ లు తయా రు చేయించాలని చెప్పారు. నగరం లో పలు ప్రాంతాలకు మంజీరా ద్వారా 1965 నుంచి నీటిని సర ఫరా చేస్తున్న పైపులైన్లకు కాలం చెల్లిన నేపథ్యంలో ప్రత్యామ్నా యంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధి

**• నుమాయిష్ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్**





**హైదరాబాద్,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** నుమాయిష్ ను ప్రభుత్వ సహకారంతో మరింత అభివృద్ధి చేసుకోవచ్చని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన(నుమాయిష్)-2025 కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, పీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ విహెచ్, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 84 వ నుమాయిష్ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. జనవరి 1న ప్రారంభం కావాల్సి ఉండగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి వల్ల శు క్రవారం ప్రారంభించినట్లు తెలిపారు. జమ్మూ నుండి ఇతర రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లి కొనుక్కోవాలనుకున్న ఇక్కడే ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నుమాయిష్ లో దొరుకుతాయన్నారు. గతంలో ఎనిమల్ కంపీటిషన్ జరుగుతుండే దానిని మళ్ళీ ప్రారంభించాలని కోరారు. పాడి పంటలను ఎంకరేజ్ చేయాలన్నారు. ఇక్కడ నుమాయిష్ కార్యక్రమం జరుగుతుందని, విద్యా సంస్థలను ప్రోత్సహించడం లాంటివి ఈ కమిటీ చేస్తుందన్నారు. మా దగ్గర గిరిజనులు, పెదలు ఉన్నారు మా దగ్గర ఎగ్జిబిషన్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేయండని అన్నారు. ఇప్పుడు 28 విద్యా సంస్థలు ఉన్నాయి వచ్చే నుమాయిష్ లోపు 30 కావాలన్నారు.

# ఇది ప్రజాప్రభుత్వం కాదు..కోతల ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు. కనీస మద్దతు ధర కొన్ని పంటల మీద 80 శాతం మోడీ ప్రభుత్వం పెంచిందని, కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. ధాన్యం కొనుగోలు లో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది? ఇది నేరపూరిత చర్య అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ లతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అన్యాయం చేస్తుందని, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారుల మీద అజమాయిషీ లేదా అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యం : మల్లు భట్టి విక్రమార్క




**సంగారెడ్డి,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు. దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసంస్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.

# మహిళా లోకానికి సాయిత్రిబాయి పూలే స్ఫూర్తి

(మొదటి పేజీ తరువాయి)

జీవిస్తున్నా రన్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారని కవిత గుర్తు చేశారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మెక్కాలన్నారు. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదని పేర్కొన్నారు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేందని అన్నారు. 1953లో అప్పటి ప్రధాని నెహ్రూ బీసీలపై అధ్యయనం చేయడానికి కాకా కాలేల్కర్ కమిషన్ వేశారని, పాపం ఆ పెద్దమనిషి రెండేళ్లు శ్రమించి రిపోర్టు ఇస్తే నెహ్రూ దాన్ని తిరస్కరించారన్నారు. ఇది చరిత్ర, కాదనలేని వాస్తవం. మండల్ కమిషన్ రిపోర్టును పదేళ్లపాటు బీరువాలో పెట్టారన్నారు. మండల్ కమిషన్ రిపోర్టును వీపీ సింగ్ అమలు చేస్తే ఆయన ప్రభుత్వాన్ని కూలగొట్టారని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛినం అవుతుందని ఆనాడు రాజీవ్ గాంధీ చెప్పలేదా?. బీసీల కోసం పోరాడే మమ్మల్ని మీకు ఇప్పుడు బీసీలు గుర్తుకు వచ్చారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ద్రోహం చేసిందని" కవిత మండిపడ్డారు.

# బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు

(మొదటి పేజీ తరువాయి)

పులెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంఛ్ చేశారు. ఈ సందర్భంగా పు÷-లలెల గోపీచంద్ మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి ప్రోత్సహించినట్లుగా ఉంటుందని పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**మెదక్,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, ఆటో ఢీ కొనడంతో ముగ్గురు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన నర్సాపూర్ పట్టణ సమీపం లోని మెడలమ్మ గుడి సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న రెండు ఆటోలను ఢీ కొట్టింది. ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో 8.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్‌ఈఎల్ వద్ద 8.8, రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరాంపల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయని వాతావరణ శాఖ తెలిపింది.

# సావిత్రి బాయి పూలేకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి



**హైదరాబాద్,జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలేకు సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జయంతి సందర్భంగా జూబ్లిహిల్స్ నివాసంలో ఆ మహనీయురాలి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆమె అసాధారణ ప్రతిభాశాలి అని, ఆమె ఎందరో మహిళలకు విద్యనందించిన వ్యక్తి అని కొనియాడారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలు బహుజన రాజ్యంతోనే సాధ్యం

● బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు



**పరకాల, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల నియోజకవర్గ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల బస్టాండ్ సర్కిల్ లో మహాత్మా సావిత్రిబాయి పూలే 193వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం పరకాల నియోజకవర్గ అధ్యక్షులు కాకీ శరత్ చంద్ర ఆధ్వర్యంలో జరుగగా ముఖ్య అతిథులుగా రాష్ట్రకార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ ఈ దేశంలో చదువులేని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అగ్రకుల పేదలకు చదువు నిరాకరించిన రోజుల్లో మనువాద సమాజానికి వ్యతిరేకంగా పోరాటం చేసి జ్యోతిరావు పూలే ఆశయాలను భుజాన వేసుకుని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సమాజానికి చదువు నేర్పుకుంటూ సమాజంలోని రుగ్మతలను రూపుమాపడం కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న పీశ్వా బ్రాహ్మణులు నిరంతరం బహుజన జాతులకు చదువులు నేర్పుతావా అని చెప్పి రాళ్లతో కొట్టిన లెక్కచేయకుండా సమాజానికి చదువు నేర్పిన ఘనత మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ దేశంలో సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళుతున్న బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి మాత్రమే నిజమైన వారసురాలు అని అన్నారు. సావిత్రిబాయి పూలే కలలుగన్న సమతా సమాజం బహుజన రాజ్యంలోనే అది బీఎస్పీ తోనే సాధ్యమని సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం బహుజన్ సమాజ్ పార్టీ వెంట బహుజన సమాజమంతా తరలి రావాలని శనిగరపు రాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల వినయ్ అంబేద్కర్ నియోజకవర్గ ఇన్చార్జి కర్రె రమేష్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మేకల విష్ణు మండలం నియోజకవర్గం ఉపాధ్యక్షులు పసుల బిక్షపతి మడికొండ రవళి కార్తీక్ ఓనపాకల కుమార్ పెండ్యాల చందు మడికొండ రఘుపతి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**బయ్యారం,జనవరి 3(పీసీడబ్ల్యూ న్యూస్):** బయ్యారంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు,అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి సావిత్రిబాయి గురించి మాట్లాడుతూ నేటి విద్యార్థులె రేపటి భావి భారత పౌరులుగా రూపుదిద్దు కొని సావిత్రిబాయి పూలే ఆశయ సాధనలో నడవాలని సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని విద్యార్థులకు ఆమె చేసిన సేవ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యపకురాలు సరిత ని తోటి అధ్యాపకులు సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు, ఎన్ఎస్ఎస్ పి ఓ కె.సంతోష్, అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సావిత్రీబాయి ఫులే ఆశయాలు సాదించాలి

● ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



**హనుమకొండ ప్రతినిధి: జనవరి 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశంలో మహిళలకోసం సావిత్రీబాయి ఫులే చేసిన పోరాటం చాలా గొప్పదని ఆమె ఆశయాలకోసం అందరూ పని చేయాలనీ కృషి చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. శుక్రవారం సావిత్రీ బాయి ఫులే జయంతి సందర్బంగా కాకతీయ యూనివర్సిటీ ఎస్డిఎల్సి ప్రాంగణం దగ్గర ఉన్న సావిత్రి భాయ్ పూలే విగ్రహానికి ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. దేశంలో మహిలకోసం పూలే దంపతులు మొట్టమొదటి సారి పాఠశాలాలను ఏర్పాటు చేసి చదువు నేర్పిన గొప్ప వ్యక్తి సావిత్రి భాయ్ పూలే అని కొనియాడారు. సావిత్రి భాయ్ పూలే చదువు చెప్పడానికి మహిళ దగ్గరికి వెళ్తున్న క్రమంలో అగ్రకులలాకు చెందిన కొందరు వ్యక్తులు సావిత్రి భాయ్ పూలే మీద దాడి చేసి పేడ గుడ్లు కొట్టిన కానీ, వెనకడుగు వేయకుండా మహిళల దగ్గరికి వెళ్లి చదువు నేర్పిన గొప్ప వ్యక్తి సావిత్రి భాయ్ పూలే అని అన్నారు సావిత్రి భాయ్ పూలే ఆశయాలు సాధించడంకోసం ప్రతి ఒక్కరూ పని చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కె'యూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వి రాజ్ నాయకులు అజయ్ రాకేష్ బాలు గణేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన పెద్ది

**నర్సంపేట, జనవరి 02(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి 2025- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని హైదరాబాద్ లోని తన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు .మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



# మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే

● షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసనూరి మనోహర్



**హనుమకొండ ప్రతినిధి: జనవరి 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళల అభ్యున్నతి కోసం, వారి సాధికారత కోసం, విద్యతోనే వనితకు విముక్తి అని చెప్పి, మహిళా లోకాన్ని అక్షరాజ్ఞానం వైపు నడిపించిన సంఘ సంస్కర్త, కవయిత్రి సావిత్రిబాయి పూలే అని ఉమ్మడి ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసుల మనోహర్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి మనోహర్ పాల్గొని సావిత్రి భాయ్ చిత్రపటానికి పూలమాల చేసి నివాళులర్పించారు. అనంతరం మనోహర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, భోజనాలను గుర్తించినందుకు ప్రభుత్వానికి సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద లాంటి సమస్త హక్కులు నిరాకరించబడిన సమాజంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను ఎదిరించి, విధి నిర్వహణ విషయంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని నిలిచి, గెలిచారు. కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించి, విద్యా ఉద్యమాన్ని ప్రారంభించిన ఆమె వయసు కేవలం 18 ఏళ్లు మాత్రమే అని, జీవిత కాలం మొత్తంలో 52 పాఠశాలను ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య భావజాలం గల వారి నుండి అనేక దాడులు, అవమానాలను ఎదుర్కొన్నదన్నారు. ఈ నేపథ్యంలో చివరికి 1849 లో భర్తతో కలిసి గృహ బహిష్కరణకు గురి కావలసి వచ్చిందని, స్త్రీ, పురుషులు కులమతాలకు అతీతంగా విద్య నభ్యసించడం సహజమైన హక్కు అని, అందుకే అందరూ చదవాలి, అందరూ సమానంగా బతకాలి అని, అనునిత్యం తపించిన సామాజిక విప్లవమూర్తి సావిత్రి బాయి అని,సావిత్రీ బాయి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాకుండా గొప్ప రచయిత్రి. 1854లో కావ్య పూలే అనే ఒక కవితా సంపుటి రచించారు. అభంగ్ అనే రచన ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉండేదని, సూటిగా, సరళంగా, ప్రకృతి వర్ణన, జానపద కళలు ప్రతిబింబించే కావ్య రచనలు చేశారామె అని అన్నారు. ఆమె ఆదర్శాలను నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని మెరుగైన సమాజ నిర్మాణంలో మనవంతు కృషి చేద్దామని పసునూరి మనోహర అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎర్ర చంద్రమౌళి, హనుమకొండ జిల్లా నాయకులు గుర్రపు యాదగిరి, రామగిరి శ్రీనివాస్, కొంగ్ర తిరుపతి, బట్టు సమోధర్, పొలిమేర గోపి, తదితరులు హాజరై తొలి మహిళ ఉపాధ్యాయురాలికి శుభాకాంక్షలు తెలియజేస్తూ నివాళులర్పించారు.

# బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పని చేస్తుంది

● కాకతీయ యూనివర్సిటీ ప్రాంగణంలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఘనంగా నివాళులు

● వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి: జనవరి 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం, వారి అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జి ఆరేగంటి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 194వ, జయంతి కేయు ఎస్డిఎల్ సి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటు వంటి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట ప్రభుత్వం 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం' గా ప్రకటించినందుకు తెలంగాణ ప్రజలు గర్వపడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధి కోసం పాటు పడుతుందని, ఎన్నకల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం బీసీ కుల గణన పూర్తి చేసి, బీసీలకు స్థానిక సంస్థలు 42% రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. మహిళా అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష పైన అలుపెరగని పోరాటం చేసిన మహిళా ఉద్యమరాలు, సామాజిక సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని, సావిత్రిబాయి ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా' ప్రకటించడం హర్షించదగ్గ విషయమని మహిళా ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణమని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రకటించడం పట్ల బీసీ సమాజం హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ మల్లారెడ్డి , బీసీ సెల్ డైరెక్టర్ ఆకుతోట శ్రీనివాస్ , బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, కేయు పాలకమండలి సభ్యులు డా.చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, రీసెర్చ్ స్కాలర్ సోమరాజు, బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు శాగంటి సుమన్ రాజ్, మహిళా కన్వీనర్ జాహ్నవి, ఉపాధ్యక్షులు జిర్కపల్లి రత్నం, గణేష్ , అజయ్ సింగ్, తరుణ్, కోశాధికారి రవితేజ, కార్యవర్గ సభ్యులు హర్షవర్ధన్, కోఆర్డినేటర్ వేణు, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ బాయ్‌ని అభినందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి: జనవరి 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఓవైపు పేపర్ బాయ్‌గా పని చేస్తూ మరోవైపు విద్యలో రాణిస్తున్న రక్షిత్ ఇతర విద్యార్థులకు ఆదర్శమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పేపర్ బాయ్ రక్షిత్ పుట్టినరోజు సందర్భంగా.., మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉదయం 5 గంటలకు లేచి ఓ వైపు పేపర్ బాయ్ గా పని చేస్తూ మరోవైపు వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 7 వతరగతి చదువుతూ విద్యలో రాణిస్తున్న రక్షిత్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందించారు. చిన్న వయసులోనే ఇంటింటికి పేపర్ వేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న రక్షిత్ పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శనీయమని అన్నారు. ఇలాగే కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థి రక్షిత్ పుట్టినరోజు సందర్భంగా నూతన వస్త్రాలు, పుస్తకాలు కొనుగోలు చేసుకోమని కొంత నగదును ఎమ్మెల్యే బహుమతిగా అందజేశారు.

# టేకుమట్ల నూతన ప్రెస్‌క్లబ్ ఎన్నిక

- అధ్యక్షుడుగా బొంగోని నరేష్ గౌడ్



**టేకుమట్ల, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క టేకుమట్ల మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ప్రజాపక్షం బొంగోని నరేష్ నీ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఆ తరువాత ఉపాధ్యక్షులు తెలంగాణ వాణి అంబుల కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్ గౌడ్, కోశాధికారి ఎడ్ల సురేష్ యాదవ్, కార్యదర్శి పి సి డబ్ల్యూ న్యూస్ ఆకునూరి సతీష్ లని ఎన్నుకున్నారు. ఈ యొక్క సమావేశంలో అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ మండల ప్రెస్ క్లబ్ కోసం నిరంతరం కృషి చేస్తానని మాట్లాడారు. ఈ యొక్క సమావేశంలో కార్యవర్గ సభ్యులు బొజ్జ పెల్లి రాజేందర్, సుంకరపల్లి దేవేందర్, కన్నూరి రమేశ్,మేడిపల్లి నరేష్, కూకట్ల దేవేందర్, రొంటాల సురేష్, కుమార్ లు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి జీవితం నేటి మహిళలకు స్ఫూర్తి దాయకం



**హనుమకొండ,జనవరి 3(పీసీడబ్ల్యూ న్యూస్):** అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే అని, వారి పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ మహిళ కార్యదర్శి డా. కే. గోపిక రాణి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. రెండు జిల్లా ల బార్ అధ్యక్షులు టి. జీవన్ గౌడ్, యం. రమేష్ బాబు, మహిళ న్యాయవాదులు, అనిత, స్వప్న, మాలతీ, రమాదేవి, శృతి, అండాలు, సుధా, విశాలి, అరుణ పాల్గొని పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి జీవిత చరిత్రను కొనియాడారు.

# సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు



**కురవి, జనవరి 03(పి.సి.డబ్ల్యూ న్యూస్ ):**శుక్రవారం రోజున మన భారతదేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కురవి ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి వహీద్ , ఇతర ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, అలాగే జడ్.పి.హెచ్.ఎస్ కురవిలో పనిచేసే ఆరుగురు మహిళా ఉపాధ్యాయులు శ్యామల దేవి ,విజయలక్ష్మి ,పద్మలత , రత్నమాల ,యాకమ్మ మరియు కళావతి లను శాలువాతో సన్మానించడం జరిగింది.

# వలలో చిక్కుకున్న కొండ చిలువ



**జగిత్యాల, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల మండల పరిధిలోని ధరూర్ వాగులో భారీ స్థాయిలో ఉన్న కొండచిలువ శుక్రవారం చేపల వలకు చిక్కింది. మత్స్యకారులు చేపల కోసం వాగులో ఉంచిన వలలో చిక్కుకున్న కొండచిలువ గమనించిన స్థానికులు గంగపుత్రులకు సమాచారం అందించగా వారు అటవీ అధికారులకు సమాచారం అందించారు.దీనితో అటవీ అధికారులు, మత్స్యకారులు వల నుంచి భారీ కొండ చిలువను బయటకు తీసి అడవి ప్రాంతంలో వదిలిపెట్టారు.

# జగిత్యాల కలెక్టరేట్లో సావిత్రిబాయి పూలే జయంతి



**జగిత్యాల, జనవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల కలెక్టరేట్లో సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కలెక్టర్ సత్యప్రసాద్, అడిషనల్ కలెక్టర్ బిఎస్.లతతో పాటు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమెచేసిన సేవలను కొనియాడారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్లో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం



**ఖానాపూరం, జనవరి 03,(పీసీడబ్ల్యూ న్యూస్):** సైనిక్ స్కూల్ అశోక్ నగర్ నందు ప్రిన్సిపల్ గట్ల సురేందర్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగిందని తెలిపారు .ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి మహిళ ఉపాధ్యాయురాలు అని, అదేవిధంగా ఒక గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడుతూ ఎన్ని అవమానాలకు గురైనప్పటికీ మహిళలకు విద్యను అందించాలని ఉద్దేశంతో తొలి బాలికల పాఠశాలను ఏర్పాటు చేసి మహిళల పురోభివృద్ధికి పునాదులు వేశారని కొనియాడారు. ప్రస్తుత మహిళలు అన్ని రంగాల్లో నేడు రాణించడం అభినందనీయం అని వారు తమ వృత్తి మరియు వ్యక్తిగత జీవితాలను సమన్వయం చేసుకుంటూ అటు సమాజానికి,ఇటు కుటుంబానికి ఎనలేని సేవలందిస్తున్నారు అని సైనిక్ స్కూల్లో పనిచేసే మహిళా ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు సుజాత, జ్యోతి, సునీత ,సుధారాణి, సబిత,సవిత లను ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సన్మానించారు.మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ సన్మానం బాధ్యత పెంచిందని విద్యార్థుల అభివృద్ధికి మరింత మెరుగైన సేవలందిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను విద్యార్థులకు సవివరంగా వివరించారు.ఈ సమావేశంలో డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి స్కూల్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ కుమార్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సాయిలు మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు...

- సావిత్రీబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తాం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్,జనవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.రేకుర్తి లోని శాతవాహన యూనివర్సిటీ ముందుగల జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన సావిత్రీబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేసి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సామాజిక విప్లవకారిని అని బాల్యవివాహాలకు,మూడ నమ్మకాలకు,సతీ సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ధీరవనిత అని కొనియాడారు.సావిత్రీబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సావిత్రీబాయి పూలే జయంతిని అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎదుల్ల రాజశేఖర్,నాగి అశోక్,అస్తపురం తిరుమల,అస్తపురం రమేష్,జక్కుల మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,ఊరడి లత,రజితా రెడ్డి,మహాలక్ష్మి,స్వప్న,మమత,శరణ్య, దుర్గం శ్రీనివాస్,దుర్గం సుధీర్,లక్ష్మీరా జం,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ



**కురవి, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కురవి మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి వాంకుడోత్ బాలాజీ చేతుల మీదుగా టి పి టి ఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్, కురవి నందు ఆవిష్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ మాట్లాడుతూ టి పి టి ఎఫ్ విద్యారంగ సమస్యల తో పాటు సామాజిక సమస్యల పరిష్కారాలకై పోరాటాలు చేస్తుందన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని కరువు భత్యాలను రాబోయే క్యాబినెట్ మీటింగ్ లో ఆమోదించి విడుదల చేయాలన్నారు. 317 జీవో వలన నష్టపోయిన స్థానికులు, మెడికల్, మరియు స్పౌజ్ కేటగిరి ఉద్యోగులకు వెంటనే బదిలీలను కల్పించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా గత నెల రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చి వారి సమ్మెను విరమింపజేయాలని కోరారు.కురవి మండల అధ్యక్షులు గుండ్ల విజయ్ కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల మండల శాఖ తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఓదెల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ దైద వెంకటేశ్వర్లు, మండల నాయకులు వెంపటి విజయరాజ్, భూక్యా బాలాజీ, చిందం శ్రీనివాస్, శీలం వెంకట్రాజ్ , విజయలక్ష్మి గోనెకార్తిక్, మురళి, గోరంట్ల వినోద్, మూరగుండ్ల రవి, పాల్గొన్నారు.

# ఎల్ట ఆధ్వర్యంలో మండల స్థాయి ఉపన్యాస పోటీలు



**బయ్యారం, జనవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో ఇంగ్లీష్ ఎల్ట ఆధ్వర్యంలో ఒలంపియాడ్ మరియు ఉపన్యాస మండల స్థాయి పోటీలను జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో కన్వీనర్ గాడిపల్లి శ్రీను,కో- కన్వీనర్ వి.వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి .దేవేంద్ర చారి ,పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ కె. బిక్షం హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆంగ్లంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవటం వలన ఉద్యోగ అవకాశాలకు ఉపయోగ పడుతుందని తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో పట్టు పెంచుకోవడానికి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కార్యక్రమాలు బాగా ఉపయోగ పడుతాయని సూచించారు. అనంతరం పోటీలలో ఇంగ్లీష్ ఉపన్యాసం లో ప్రథమ స్థానం లో వి.సంజన జడ్ పి హెచ్ స్ గర్ల్స్ బయ్యారం, ద్వితీయ బహుమతి జి.శృతి జడ్పీహెచ్ స్ వెంకట్రాంపురం, ఇంగ్లీషు ఒలింపియాడ్ లో ప్రదమ స్థానం లో ఎస్.కె. సన జడ్పీ హెచ్ స్ గర్ల్స్ బయ్యారం, ద్వితీయ స్థానం లో ఎం.లావణ్య జడ్పీ హెచ్ స్ జి కె.పేట గెలుపొందడం జరిగిందని వీరికి మెమెంటోలను,ప్రశంస పత్రాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎల్ట బయ్యారం మండల సీనియర్ ఉపాధ్యాయులు ధనుంజయ,దస్తగిరి,సాధ్యమని,పల్లవి,విద్యార్థులు ఉన్నారు.



# సాక్షరతతోనే మహిళా సాధికారత...

- సావిత్రీబాయి పూలే పోరాటం స్ఫూర్తిదాయకం..
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...



**మానకొండూరు, జనవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** సాక్షరతతోనే మహిళా సాధికారత సాధ్యపడుతుందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం ఆ మహనీయురాలుకు ఘనంగా నివాళలర్పిస్తూ ఈ మేరకు పత్రికా ప్రకటన జారీ చేశారు.చదువు వల్లనే మహిళల సాధికరత సాధ్యపడుతుందని సావిత్రీబాయి పూలే బలంగా విశ్వసించారని, అందుకే ఆమె మహిళలకు విద్యనందించేందుకు నిరంతరం పాటుపడ్డార ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రపుటల్లో నిలిచిపోయిన సావిత్రీబాయి పూలే తనకున్న శక్తిసామర్థ్యాలతో సమాజంలో చారిత్రాత్మకమైన మార్పులకు పునాది వేశారని ఆయన కొనియాడారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించడమే కాకుండా అణచివేతలకు గురైనవారికి న్యాయం అందించేందుకు తమ జీవితాన్ని అర్పించారని, లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఒక వైపు సావిత్రీబాయి, ఆరో వైపు ఆమె భర్త జ్యోతీరావు పూలే దేశానికి ఎనలేని సేవలందించారని, వారి త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే కొనియాడారు. సావిత్రీబాయి ఆశయాలను సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మహిళల సాధికారతకు పెద్దపీట వేయటంతో పాటు, మహిళలను అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలను కల్పించే నైపుణ్యాల వృద్ధికి వినూత్న కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.సావిత్రిబాయి పూలే చేసిన కృషి, త్యాగాలకు గుర్తింపుగా ఏటా సావిత్రిబాయి పూలే జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మహిళా ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు అందజేశారు.

# సావిత్రి బాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శనీయం



**కురవి, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆడవాళ్ల చదువు తోటే సమాజం లో ప్రగతిశీల మార్పు, సంపద చేకూరుతుందని, నమ్మి ఆచరణలో చూపిన సావిత్రి బాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శనీయం కావాలని డి ల్ పి ఒ పి కనకదుర్గ అన్నారు.తాళ్లసంకీస గ్రామం లో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు ఆధ్వర్యంలో సామజిక వైతాలికురాలు సావిత్రిబాయి పూలే 134వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలనచేసి అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కనకదుర్గ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి పదములో నడుస్తుందని అన్నారు. డి ల్ పి ఓ,సిరోలు మండల వైద్యులు, మాజీ సర్పంచి వార్డు సభ్యురాలు గ్రామపంచాయతీ మహిళా సిబ్బంది, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇందిరమ్మ కమిటీ మహిళా సభ్యులు, ఆశ వర్కర్స్,అంగన్వాడీ టీచర్స్, ఆయాలు ఏఎన్ఎమ్స్, మహిళా కానిస్టేబుల్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ప్రతాపని బిక్షమయ్య డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ విరాజిత, రాజేందర్,విజయలక్ష్మి, సంధ్య, ఠాగూర్,ఇనుగుర్తి దేవయ్య నరేందర్, వనజ,సూరమ్మ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

- ప్రతి మనిషికి చదువు అవసరం దళితరత్న మద్దెల గిరి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జనవరి 3,(పిసిడబ్ల్యూ న్యూస్):**చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను దయర్ గూడా లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో సింగూరు పాండు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మద్దెల గిరి మాట్లాడుతు అవమానాల నుంచి అక్షరం నేర్చుకొని ఆధునిక భారత దేశ తొలి మహిళా ఉపాద్యాయురాలిగా వెలిగింది,మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది చదువు ఒక్కటే ఆయుధం అని నమ్మి దేశంలో తొలి మహిళా పఠశాలలను ప్రారంభించిన విద్య మూర్తి మహాత్మ పేరును నిలబెట్టిన మహనియురాలు మన అమ్మ సావిత్రి బాయి పూలే, తల్లీ మీ దంపతులకు మేము మీచ్చి రుణం తీర్చుకోగళం అని అన్నారు.సింగూరు పాండు మాట్లాడుతు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేసి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వనీకి ధన్యవాదములు తెలిపారు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, బేగారి నర్సింహా, రాజేష్ పాశ్వాన్, బయిర్ హరిబాబు, పసులది రాములు, కన్నయ్య తదితరులు పాల్గొని తల్లికి నివాళులు అర్పించరు.



# బత్తిని రామ్మూర్తికి కాంగ్రెస్‌కి ఎటువంటి సంబంధం లేదు

**● కోడి శ్రీనివాస్ (కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు)**

**బయ్యారం,జనవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ బాలాజిపేట గ్రామానికి చెందిన బత్తిని రాంమూర్తి అనే వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ కి ఎటువంటి సంబంధం లేదని ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ తెలిపారు.ఈ వ్యక్తి వల్ల కాంగ్రెస్ పార్టీ రోజు, రోజుకి నష్ట పోతున్నదనీ, అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరి గ్రూపులు సృష్టిస్తూ పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థికి సపోర్ట్ చేశాడని, పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ సమన్వయ మీటింగ్ ఏర్పాటు చేయగా ఆ మీటింగ్ కి రాలేదనీ అన్నారు. మండల అధ్యక్షులు మరియు జిల్లా కార్యదర్శి ఇద్దరు వారి ఇంటికి వెళ్ళి మీటింగ్ రావాలని కోరగా రాలేదనీ,ఆ ఎన్నికల్లో బిఆర్ఎస్ కి సపోర్టు చేసాడని,ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎస్ డి ఎఫ్ నిదుల నుండి హైమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయగా అవి గత బిఆర్ఎస్ ఎంపీ ద్వారా తెచ్చినవని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకున్నాడనీ, ఎమ్మెల్యే ఆదేశం ప్రకారం తులారం ప్రాజెక్ట్ కాలువలు పూడిక తీసి వినోభానాగర్, గౌరారం, బాలాజిపేట గ్రామ రైతులకు నీరు అందించడం వల్ల రైతులు ఆనందంగా వుంటే కాలువలు పూడిక తీయడం వలన ఎవరికి ఉపయోగం లేదు అని ప్రచారం చేశాడని,బిఆర్ఎస్ కార్యకర్త అయిన తైగళ్ళ శ్రీనును ఇందిరమ్మ కమిటీ మెంబరుగా పెట్టాడని, అతని జన్మదినం కూడా బిఆర్ఎస్ నాయకులతో కలిసి చేసుకున్నాడని, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆరోపించారు.ఈ విధంగా ఇంకా అనేక పార్టీ వ్యతిరేక మరియు ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నాడనీ,గ్రామ కార్యకర్తల సమావేశంలో పై విషయాలను చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేసి పై వ్యక్తి ని పార్టీ నుంచి శాశ్వతంగా తొలగించడం జరిగిందనీ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్ పత్రికా ప్రచారం నిమిత్తం విలేకరులకు లేఖలో తెలిపారు.





# కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**● స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**హనుమకొండ ప్రతినిధి: జనవరి 3 (పీసీడబ్ల్యూ న్యూస్):**కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు నిరుపేదల పాలిట వరంలాంటివని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. లింగాల ఘనపురం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 11 లక్షల 43 వేల విలువ గల చెక్కులను, 87 మంది ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన రూ 87లక్షల 10 వేల 92 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారుల కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వచ్చే యాసంగి పంటకు గోదావరి జలాలను అందిస్తామని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపి రైతులు రెండు పంటలు పండించుకునే విధంగా సాగునీటిని అందిస్తామని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 10వ తేది లోపు లింగాల ఘనపూర్ చెరువు మత్తడి పోసే విధంగా ఏర్పాట్లు చేసి రెండో పంటకు నీరు అందే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నా కూడా సంక్షేమ పథకాలను ఏ పరిస్థితుల్లోనూ ఆపడం లేదన్నారు. అలాగే ఒకప్పుడు సరైన సాగునీటి వసతులు లేక రైతులు వలస వెళ్తున్న ప్రాంతం ఈ మండలం అని, కానీ ఇప్పుడు పంటలు సమృద్ధిగా పండుతున్నా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు గాను సంవత్సరంలోపు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు పూర్తిచేయనున్నట్లు వెల్లడించారు. ఆశ్వరావుపల్లి కుడి కాలువ పనులను జనవరి 8వ తేది లోగా పనులను పూర్తిచేసి, యాసంగి పంటకు సంక్రాంతికి రైతుల సాగు భూములకు నీరు అందిస్తామని వివరించారు. చివరి సాగు భూములకు నీరు అందేలా కృషి చేయాలని, మండలంలోని ప్రతి కుంటను, కాలువను నింపాలని, అందుకోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ ఏడాది యాసంగి పంటకు రైతు భరోసా అందిస్తామని అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రూ. 21వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం కొండలకు, గుట్టలకు, రాళ్లకు, వ్యవసాయం చేయని భూములకు, వ్యవసాయం చేయని వారికి భూములు అమ్ముకున్న వారికి రైతు భరోసాను అందించిందని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో ఎకరానికి రూ. 7500 చొప్పున రైతు పండించే ప్రతి ఎకరానికి రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని స్పష్టం చేశారు. ఈ మండలాన్ని వ్యవసాయంలో మరింత అభివృద్ధి చేసే దిశగా అందరి సహకారంతో కృషి చేస్తానని తెలిపారు.

**వ్యవసాయ డ్రోన్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

లింగాల ఘనపూర్, వనపర్తి గ్రామలకు రైతు సంఘాలకు నాబార్డ్ ద్వారా మంజూరైన వ్యవసాయ డ్రోన్ లను స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఆర్డీవో, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఏఎంసీ వైస్ చైర్మన్, తహసీల్దార్ ఇతర అధికారులు, ప్రజాప్రతి నిధులు, నాయకులు ప్రజలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.











# స్త్రీ విద్యాభివృద్ధికి సావిత్రి బాయి పూలే కృషి అభినందనీయం

**గార్ల, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి అందు కోసం పాటుపడిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్,ఐద్వా జిల్లా నాయకురాలు అలవాల సత్యవతి లు అన్నారు. భారతీయ సంఘుసంస్కర్త, ఉపాధ్యాయురాలు,రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతిని సిపిఎం,ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక మంగపతిరావు భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి అలవాల సత్యవతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ వారు మాట్లాడుతూసావిత్రి బాయిపూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రిగా ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సావిత్రి బాయిపూలే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని అన్నారు.ఆధునిక



విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణే లో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని చెప్పారు.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రులు, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారని వారి సేవలను కొనియాడారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేస్తూ సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు,పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, ఐద్వా నాయకులు ఎ.వీరాస్వామి,కె.రామకృష్ణ,ఎస్. కె మౌలానా,కె. మహేశ్వరావు,వి.కొండయ్య, యం.అశోక్, జి.వీరభద్రం,ఎస్. నాగరాజు, కె.సుజాత,నాగమణి, పద్మ,కార్యకర్తలు ఉన్నారు.

# నేడు ఖమ్మంకు డాక్టర్ కేఏ పాల్ రాక

**● సర్పంచ్‌లు మేధావులతో ఆత్మీయ సమావేశం**

**● మధ్యాహ్నం 12 గంటలకు మీడియాతో ముఖాముఖి**



**ఖమ్మం, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ నేడు 4వ తేదీ శనివారం ఖమ్మంకు రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తూ వస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్ చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను నిర్వహించారు.ఈనెల 4న మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు సర్పంచులు మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వివిధ వర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ విజ్ఞప్తి చేశారు. డాక్టర్ కే ఏ పాల్ రాక సందర్భంగా నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు చేశారు.

# నిషేధిత చైనా మాంజాను అమ్మిన, వినియోగించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు

**● జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్**



**జగిత్యాల, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు.ఈ యొక్క చైనా మాంజా ను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని డయల్ 100 గాని ఫోన్ చేసి తెలపాలి అని సూచించారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలు అమరం: సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి



**బయ్యారం,జనవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతి రావు పూలేతో కలిసి ఎంతో మందికి విద్యను అందించిన మహనీయులని కొనియాడారు. మన దేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా పనిచేసి నేటికీ ఎంతో మంది మహిళలకు ఆదర్శనీయమయ్యారని పేర్కొన్నారు.పూలే ఇద్దరు దంపతులు సమాజంలో విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ..ఏన్నో పాఠశాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ అక్షర జ్ఞానం చేశారని, అలాంటి మహోనియురాలి జయంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, తిరుమల ప్రభాకర్ రెడ్డి, సూరం సుధాకర్ రెడ్డి, వీరబోయిన సంపత్,మండ నాగరాజు,లక్ష్మి,భాస్కర్, నర్సయ్య, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి,ఉపేందర్,నాగేందర్ తదితరులు ఉన్నారు.

# ఎంపిఓ జిల్లా అధ్యక్షులు జక్కుల శ్రీనివాస్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుండేటి గోపిక జితేందర్ రెడ్డి



**వెల్గటూర్, జనవరి 03 (పిసి.డబ్ల్యు న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ఎం పి.ఓ.అసోసియేషన్ అధ్యక్షునిగా జక్కుల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి, ఇంచార్జి ఎం.పి.డి.ఓ రవీందర్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి, డైరెక్టర్ జూపాక ప్రవీణ్, పోలోజు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారిని సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**చిట్యాల, జనవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అద్యక్షతన సావిత్రి బాయ్ పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆమే చిత్రపటానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లులి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ కాలంలో చదువు సంస్కారంతో పాటు అంటరాని తనం అస్పృశ్యత మూఢనమ్మకాలు తెలియని వారికి మొదటి ఉపాధ్యాయురాలిగా అందరికీ విద్యను అందించి ప్రతి ఒక్కరికి అన్నీ తన భర్త ద్వారా తెలియజేశారని అన్నారు. వారి హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేశాడని సమాజంలో పేరుకుపోయిన అసమానతలను రూపు మాపుటకు ఎంతో కృషి చేశారని చెప్పారు.నేటి యువత మహిళలు విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొడారి సారయ్య MSF స్టూడెంట్ పెడరేషన్ జిల్లా ఇన్చార్జి సీనీయర్ నాయకులు అంబాల అనిల్ అంబేద్కర్ యువజన సంఘం మండల సహాయ కార్యదర్శి కనకం తిరుపతి మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ పాముకుంట్ల చందర్ కోంండ్ర కుమార్ సరిగొమ్ముల సతీష్ కట్ల శ్రీనివాస్ రేణుకుంట్ల పవన్ కళ్యాణ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో
# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి






**బెల్లంపల్లి, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో "పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక" ఆధ్వర్యంలో భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు ఈ దేశ చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి స్వరూప , పూలే పెరియార్ అంబేద్కర్ అధ్యక్షులు గోడిసెల శ్రీహరి పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించిన అనంతరం... ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే వివక్ష అంటరాని తనం, మూఢాచారాలను అంతమొందించేందుకు, మహిళలను విద్యావంతులను చేయాలనే ఆశయంతో 1868, మే 15వ తేదీన పూనేలోని బుధవారపు పేటలో 9 మంది బాలికలతో ప్రత్యేక పాఠశాలను పూలే దంపతులు ప్రారంభించారని, మహిళలు చదువుకోవాలని వారు ఈ సమాజానికి ఎంతో కృషి చేశారని అన్నారు.. బ్రాహ్మణీయ భావజాలాలకు వ్యతిరేకంగా సమ సమాజాన్ని నిర్మించడానికి సావిత్రిబాయి పూలే ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. ప్రజలకు



సామాజిక న్యాయ ఉద్యమాలు నేర్పిన గొప్ప ఆదర్శ మహిళ, మహిళ హక్కులు, ఉద్యమాలు నిర్వహించే విధంగా బహుజన స్త్రీలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కల్పించిన స్త్రీ విముక్తి' ప్రదాత సావిత్రి బాపూలే, 'స్త్రీలు అబలలు కాదు సబలలు' అని ఆనాడే ఎలు గెత్తి చాటి వారికి పురుషులతో పాటు సమానహక్కులు, హెూదా, గౌరవం కోసం జీవితాంతంపోరాడిన ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే 18వ శతాబ్దంలో 'స్త్రీ విముక్తి' ఉద్యమాల ద్వారా వితంతు వివాహాలను జరిపించిన ఆదర్శ మహిళ పూలే. 14సంవత్సరాలలోపు బడి ఈడు పిల్లలను గుర్తించి వారికి చదవటం, రాయటం, చేయటం వంటి కృత్యాలను నేర్పి వారిలో జ్ఞాన జ్యోతులను వెలిగించిన గొప్ప సంఘ సేవకురాలు , స్త్రీలకు 'మహిళా మండళ్ళను' స్థాపించి, భర్త చని పోయిన మహిళలను ఓదార్చేందుకు ఆశ్రయం కల్పించిన మహిళా పక్షపాతి , పేద గర్భిణీ స్త్రీలకు సహాయపడేందుకు ప్రసూతి వైద్యశాలల'ను ఏర్పాటుచేసి, స్వయంగా మంత్రసాని చర్యలు చేశారు సావిత్రి బాయి పూలే, 'సామాజిక పరివర్తన' కోసం మురికి కూపం లాంటి నాటి సమాజాన్ని సంస్కరించి, పట్టుదలతో, నిబద్ధతతో 'సామాజిక విప్లవోద్యమాలను' నిర్వహించి, బహుజనుల్లో చైతన్య జ్వాలను రగిల్చిన ఆదర్శ మహిళ పూలే, పూనేలో కరువు విలన తాండవం చేసినప్పుడు పునరావాస, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ఉచిత వసతి, ఉపాధి అవకాశాలను కల్పించిన మానవతావాది గా సావిత్రి బాయిపూలేను కొనియాడారు..అనంతరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ స్వరూప రాణి పాటు 9 మంది మహిళ అధ్యాపకులకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, మహిళా అధ్యక్షురాలు అక్కు ఉమా, కార్యదర్శి దుబాసి రవి, మహిళా కార్యదర్శి జిల్లా రజిత, కార్యకర్తలు అవినాష్, పూజ, విప్లవ్ రాణా తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎంఈఓ శ్రీదేవి, ఉపాధ్యాయుల సంయుక్త ఆవిష్కరణ



**తొర్రూర్ ప్రతినిధి, జనవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం ఎంఈఓ శ్రీదేవి మరియు ఉపాధ్యాయులు సంయుక్తంగా టిపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరింపజేశారు.అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను, ఈ కుబేర్ వద్ద పెండింగ్ లో ఉన్న నూతన ఉపాధ్యాయుల వేతనాలను మరియు ఇతర బిల్లులను వెంటనే చెల్లించాలని నూతన సంవత్సరంలో అయిన ప్రభుత్వం ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పైన దృష్టి కేంద్రీకరించి పరిష్కరించే ప్రయత్నం చేయాలని కోరారు.సర్వ శిక్ష అభియాన్ మరియు కేజీబీవీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించి వారితో సమ్మె విరమింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఉపాధ్యాయుల చింతల సురేష్ పెండింగ్ బిల్లులు, డి ఏ ఏరియార్స్, సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాళ్లూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ , టిపిటిఎఫ్ ఉపాధ్యాయులు టి సురేందర్ గుప్తా, డి శ్రీనివాస్ రెడ్డి, ఎం రుద్రమరాజు, బి వెంకన్న, బి కవిత, ఏం రాములు , విజయ్, డి నగేష్ , కే రామ్మూర్తి, సిహెచ్ మురళి , పి స్వరూప, ఏం యాకన్న, డి. పరంకుశ చారి , జి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జగదేవ్ పేట ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి మహిళా దినోత్సవం

● ప్రధానోపాధ్యాయులు టీ .సురేంద్ర స్వామి




**వెల్గటూర్, జనవరి 03(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల జగదేవ్ పేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన శుక్రవారం ప్రధానోపాధ్యాయులు తిరుక్కోవలూరి సురేందర్ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశాంలో విద్యార్థినీలతో సావిత్రిబాయి పూలే వేషధారణ ఏర్పాటు చేశారు. పాఠశాల మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన మాజిక కార్యకర్త పొన్నం రాజ మల్లయ్య మాట్లాడుతూ ప్రస్తుతం సామాజిక పరివర్తన విద్యార్థులలో మరియు తల్లిదండ్రులలో చాలా అవసరం ఉంది ఈ విధంగా విద్యార్థులేదిగాలని ఆయన మచ్చలి స్వామి మాట్లాడుతూ అంటరాని తనాన్ని నిర్మూలించడానికి కృషిచేసిన మహానీయులలో సావిత్రిబాయి పూలే ఒకరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు కొత్తపల్లి సునీత, సామాజిక కార్యకర్త పొన్నం రాజమల్లయ్య, జగదేవ్పేట అంబేద్కర్ గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చలి స్వామి పాఠశాల అభివృద్ధిని ఆకాంక్షించేవారు గాగిరెడ్డి సత్తిరెడ్డి, ఆసాది అశోక్, ఉపాధ్యాయులు బొద్దుల చంద్రశేఖర్ ఎల్లాల రామచందర్ రంగ రాధా కిషన్ కృష్ణవేణి బైరి శ్రీనివాస్ ఎన్ సుజాత క్యాతం నాగేశ్వరి శిరీష సత్యనారాయణ

## బహుజన రక్షణ సమితి ఆధ్వర్యంలో చదువుల తల్లి జయంతి

● పాఠశాలల్లో సావిత్రిబాయ్ పూలే విగ్రహాలు ఏర్పాటు చేయాలని 194 వ జయంతి సందర్భంగా బీ.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రసిడెంటు కాసి సతీష్ కుమార్ డిమాండ్



**జవహర్ నగర్, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** చదువులతల్లి సావిత్రిబాయి పూలే 194 జయంతిని ప్రభుత్వం మహిళా ఉపాద్యా దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే హైదరాబాద్ ట్యాంక్ బండ్ మహానీయుల పక్కనే సావిత్రిబాయ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బహుజన రక్షణ సమితి(బీ.ఆర్. ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంటు కాసి సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. అంతేగాక ప్రభుత్వ పాఠశాలల్లో చదువుల తల్లి సావిత్రి బాయ్ విగ్రహాలు ఏర్పాటు చేయడమే గాక, పాఠ్యపుస్తకాలలో సావిత్రి బాయ్ జీవిత చరిత్ర ఉండేటట్లు చూడాలని కోరారు. 2025, జనవరి-3, శుక్రవారం రోజున సావిత్రి బాయ్ పూలే 194 వ జయంతిని పురస్కరించుకుని మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాజీనగర్, అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాల దగ్గర జరిగిన నివాళి కార్యక్రమానికి బీ.ఆర్.ఎస్. స్థానిక నేత మహ్మద్ జావేద్ అధ్యక్షులుగా వ్యవహారించారు. ఈపై కార్యక్రమంలో బిఆర్ఎస్ కాసి సతీష్ కుమార్ వర్కింగ్ ప్రసిడెంటుతోపాటు ఆ సంస్థ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పాకాల డానియల్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొయాడ వెంకటేశ్వర్లు, టిడిపి చెన్నాపురం యాదయ్య, బీ.ఆర్.ఎస్. రాష్ట్ర కార్యదర్శి తాడికొండ అశోక్ కుమార్, బీఎస్పీ యాకస్వామి, ఇఫ్టూ (శ్రామిక స్పందన) షేక్ షావలి, రిపోర్టర్స్ వేణ, సోమయ్య తధితరులు పాల్గొని ప్రసంగించారు. దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, బడుగు బలహీవర్గా ఆశజ్యోతిగా పేరుగడించిందని గుర్తుచేశారు. తన జీవిత భాగస్వామి మహాత్మ జ్యోతిరావుపూలే ఆలోచన విధానంతో అవమానాలను దిగమింగి, ఉచిత విద్యనందించి, స్వయంగ 42 పాఠశాలాలను స్థాపించారని సావిత్రి బాయ్ చేసిన సేవలను, త్యాగాలను ఈసందర్భంగా వివరించారు. అనంతరం సావిత్రి బాయ్, జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనమైన విప్లవ నివాళులు అర్పించారు.

## సీఎం సహాయనిధి నుండి లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



**తొర్రూర్ ప్రతినిధి, జనవరి 3 (పిసిడబ్ల్యూన్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తొర్రురు మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన వై సుందరయ్య , తండ్రి పేరు చంద్రయ్య కి సహాయంగా, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సీఎంఆర్ఎఫ్ ద్వారా అవసరమైన ఆర్థిక సాయాన్ని పొందేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా 2,50,000 రూ.. మంజూరు చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు అనారోగ్యంతో చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమైన వారికి. విద్యా అవసరాలు లేదా ఇతర అత్యవసర సమస్యలకు సంబంధించిన వారికి సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన ఆర్థిక సాయాన్ని ప్రజలు పునరావాసం, వైద్యం, అవసరాలకు ఉపయోగించుకునేందుకు ఇది చెల్లుతుంది అని అన్నారు.నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను గుర్తించి, ముఖ్యమంత్రి కార్యాలయంతో సమన్వయం చేసి అవసరమైన సాయం అందించడంలో చొరవ తీసుకొని పేద ప్రజలకు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంచు సంతోష్, స్థానిక నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఇరిగేషన్ మంత్రి ఉత్తమును కలిసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్, జనవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని హైదరాబాదులో కలిసి గోదావరి పై లిఫ్ట్ లనుతో వ్యవసాయం ఆధారపడి జీవిస్తున్న రైతులను ఆదుకోవాలని గోదావరిలో నీరు లేనందున శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి ఒక టీఎంసీ నీరును గోదావరిలోకి వదలాలి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు.

## ప్లీజ్ సార్ మా నాన్నకు జాబ్ ఇప్పియ్యండి

● జిల్లా అధికారుల నిర్లక్ష్యం తప్పిదాలపై నిరుద్యోగ పోరాటం ● సిఎం గారు ఆదుకోండి, జిల్లా అధికారులపై చర్య తీసుకోండి

● ఎస్జీటీలో జిల్లా 10వ ర్యాంకర్ మహేందర్




**ఖానాపూరం, జనవరి 03(పీసీడబ్ల్యూ న్యూస్):** డీఎస్సి 2024లో స్పెషల్ ఎడ్యుకేషన్ సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జిటీ ) విభాగంలో 10వ ర్యాంక్ వచ్చినప్పటికీ తేదీన 02,11,24 జరిగిన కౌన్సిలింగ్ కమ్ పోస్టింగ్ లో 1:1 లిస్ట్ లో లేకుండా చేయడంతో తీవ్ర అన్యాయాన్నికి గురిచేశారు. 1:1 డిస్ ప్లే చేయక అక్కడ 10వ ర్యాంకర్ పేరు లేదు.అధికారులను సంప్రదించగా నిర్లక్ష్యపు మాటలు చెప్పారు. టెక్నీకల్ తప్పిదాలు జరిగాయని సంబంధిత అధికారులు తెలిపారు. ఇప్పటికీ 2 రెండు నెలలు గడుస్తున్నా ఎటువంటి నియామక ఉత్తర్వులు లేవు. వరంగల్ రూరల్ జిల్లా ఖానాపూరం డీఎస్సి 2024 స్పెషల్ ఎడ్యుకేషన్ సెకండరీ గ్రేడ్ టీచర్ విభాగంలో 10వ ర్యాంక్ సాధించి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయబడి నియామక ఉత్తర్వులు నేటి వరకు ఇవ్వకపోవడం ఆశ్చర్యకరం. అధికారుల నిర్లక్ష్యం, తప్పిదాలు ఈ క్రమంలో అవకతవకలు జరిగాయని నిరుద్యోగస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత విషయం పై జిల్లా అధికారులైనా డీఈవో, కలెక్టర్లకు కలిసి వినతి పత్రాన్ని అందచేసినప్పటికీ ఎటువంటి ఫలితం లేదు. సర్టిఫికేషన్ వెరిఫికేషన్ తేదీ అక్టోబర్ 29/2024 రోజున జరిగింది. నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగినట్లు అనుమనాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర పథక సంచాలకులు విద్యాశాఖ తెలంగాణ మార్గదర్శకములు అన్ని జిల్లాలకు ఒకే విధంగా ఉంటాయి. కానీ వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వారు ఉల్లఘించడం వలన మహేందర్ ఉద్యోగం కోల్పోవల్సిన ప్రమాదం పొంచి ఉంది. దీంతో మహేందర్ కుటుంబం రోడ్డున పడేట్లు ఉంది. భార్య, పిల్లలు, వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రులు ఎంతో మానసిక క్షోభ అనుభవిస్తున్నామని మహేందర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.హాల్ టికెట్ నెంబర్ 245173181785,10 వ ర్యాంక్, వరంగల్ జిల్లా అని ఒక ప్రకటనలో మహేందర్ తెలిపారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్...

**కరీంనగర్ టౌన్, జనవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్లో జరిగే సంక్రాంతి ముగ్గుల పోటీల పోస్టర్ ను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముగ్గుల పోటీల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ పోతుగంటి సుజాత రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆనందగిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయం నాలుగో వార్షికోత్సవం




**గంగాధర, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో ఆనందగిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఈరోజు అయ్యప్పఆలయ ధర్మకర్తలు శ్రీరామ్ శ్వేత - మధుకర్ మా ఇంటి మహాలక్ష్మి చేతుల మీదుగా సహస్ర గంటాభిషేకం చేయడం జరిగింది. ముఖ్య అతిథులు వెంకటేశ్వర శర్మ,చంద్రమౌళి గురు స్వామి,రాజేంద్ర నంబూద్రి గురు స్వామి, ( కేరళా) జీకే గురు స్వామి, వివేక్ కుమార్ మరియు శుక్ల పూజారి గారు పాల్గొన్నారు. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం



**చిట్యాల, జనవరి 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రంలో మొదటి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించామని మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారి జీవితం ఆచరణీయం ఆదర్శనీయమని మాట్లాడడం జరిగింది. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి ఉపాధ్యాయులు నీలిమ రెడ్డి మోరిశెట్టి సుజాత గొర్రె విజయలక్ష్మి తుమ్మ మౌనిక బుజ్జమ్మ కూచనపల్లి శ్రీనివాస్ బొమ్మ రాజమౌళి సాంబారు రామనారాయణ బుర్ర సదయ్య ఉస్మానాలి గడ్డం శంకర్ సూదం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లా అడ్వైజరి కమిటీ సమావేశం...



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** పి సి పి ఎన్ డి టి యాక్ట్1994 రూల్స్1996 అడ్వైజరి జిల్లా కమిటీ సమావేశమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో డాక్టర్ రజిత డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్లలో (పి సి పి ఎన్ డి టి) సర్టిఫికెట్లలో తప్పనిసరిగా రేడియాలజిస్ట్ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా,(పి సి పి ఎన్ టి) బోర్డులను, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను, సిబ్బంది, ధరల పట్టికలను గోడల పై ప్రదర్శించ వలసిందిగా, నిబంధన అనుసరించి స్కానింగ్ సెంటర్లు నిర్వహించవలసిందిగా సూచిస్తూ, లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్ లపై పదివేల రూపాయల జరిమానా లతోపాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించబడునని ఈ సమావేశంలో తెలిపినారు. పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ అంజలి నా ఆల్ఫ్రెడ్, జిల్లా జనరల్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, గైనకాలజిస్ట్ డాక్టర్ శోభ రాణి, డిపి ఆర్వో శ్రీధర్, లీగల్ అడ్వైజర్ శాంతి ప్రకాష్ శుక్ల, ఎన్జీవో ప్రెసిడెంట్ చింతూ జూ భాస్కర్ , ఝాన్సీ లక్ష్మి, రామాంజునమ్మ ఎన్జీవో మెంబర్లు, డిప్యూటీ డెమో రాజకుమార్, బాలయ్య పాల్గొన్నారు.



# రైతు భరోసా కొరకు రైతులు మళ్లీ అప్లై చేసుకోవాలా?

- గత ప్రభుత్వ రికార్డుల ఆధారంగా ప్రస్తుత ప్రభుత్వ పాలసీ ప్రకారం వాస్తవ రైతు కు భరోసా కల్పించాలి
- వాస్తవ సాగుదారులను నమోదు రైతు భరోసా వర్తింప చేయాలి: తెలంగాణ రైతు సంఘం



**బయ్యారం,జనవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర ప్రభుత్వం గత వానాకాలం,యాసంగి పంటలకు ఎకరాకు పంటకు రూ. 7500 ఇస్తానన్న వాగ్దానాన్ని పక్కన పెట్టి రైతులు మళ్లీ రైతుభరోస కోసం అప్లై చేసుకోవాలనడం ఆంతర్యం ఏమిటి. కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని 'భూభారతి-2024' గా పేరు మార్పు చేసింది. గవర్నర్ ఆమోదించిన తరువాత గెజెట్ ప్రకటించాల్సివుంది. ఆ తరువాత చట్టానికి రూల్స్ రూపొందించాల్సి ఉంది. సాగు దారుల హక్కులు నమోదు చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించినప్పటికీ భూభారతి చట్టంలోని 23 సెక్షన్లలో ఎక్కడా పేర్కొనలేదు. రాష్ట్రంలో 16 లక్షల మంది కౌలుదారులు, మరో 6 లక్షల మంది సాగుదారులు పట్టాదారులు లేకుండా,కాకుండా సాగుచేస్తున్నారు. వీరికి సాగు హక్కు కల్పిస్తే ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, పంటల బీమా వర్తిస్తాయి. భూ యజమానులతో పాటు, సాగుదారులకు హక్కులు కల్పించాలి. తహశీల్దార్, ఆర్డిఓ, కలెక్టర్, సిసిఎల్ఎ కార్యాలయాల వద్ద గతంలో జరిగిన లోపాలను సరిచేసే విధంగా చూడాలి. ట్రిబ్యూనల్ ఏర్పాటు, గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారుల నియామకానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. సాగుభూములను, సాగేతర భూములను విడివిడిగా రిజిష్టరు తయారు చేయాలి. సాదా బైనామాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9.12.2023 వరకు ధరఖాస్తులను ఆమోదించాలి. అసైన్డ్ భూముల సమస్యలను రెగ్యులరైజ్ చేయాలి. ప్రభుత్వ భూములు(బంచరాయి,పోడు) సాగుచేస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి. దేవాదయ,వక్ఫ్, ధర్మాదాయ భూములు సాగుచేస్తున్న సాగుదారుల పేర్లు రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వరికి రూ.500, మొక్కజొన్న రూ.330, కందులు రూ.400, సోయబీన్ రూ.350, పత్తి రూ.475, జొన్నలు రూ.292 పంటలకు బోనస్ ఇవ్వాలి. అలాగే పసుపు రూ.12,000, మిరప రూ.15,000, చెరుకు రూ.4,000, ఎర్రజొన్న రూ.3500 పంటలకు నిర్ణయించిన కనీస మద్దతు ధరలు అమలు చేయాలి. అన్ని పంటలను సివిల్ సప్లయిస్, మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధరలకు కొనుగోలు చేయాలి. ప్రస్తుతం కొనుగోలులో జరుగుతున్న జాప్యాన్ని తొలగించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణ మాఫీలో ఇప్పటికి 60 శాతం మాత్రమే విడుదల చేశారు. ఇంకా దాదాపు 18 లక్షల మంది రైతులు రుణమాఫీ కొరకు ఎదురు చూస్తున్నారు. 2024-25కు వానాకాలం, యాసింగికి కలిపి రూ.81,477 కోట్లు కాగా రూ.44వేల కోట్లు మాత్రమే పంట రుణాలు ఇచ్చారు. యాసింగి పంటలకు రుణాలివ్వాలి.యాసింగి రైతు భరోసాను సంక్రాంతికి ఇస్తామని చెబుతున్నారు. క్యాబినెట్ కమిటీ జనవరి 5,6,7 తేదీల మధ్య ధరఖాస్తు చేసుకున్న వాస్తవ సాగు రైతులకే రైతుభరోసా వర్తింప చేస్తామని నిర్ణయించారు. ఇప్పటికే వాస్తవ సాగుదారుల పేర్లు నమోదు చేశారు. ప్రభుత్వ నిర్ణయం తెలియని రైతులు ధరఖాస్తు చేసుకోవడంలో వైఫల్యం చెందితే వారికి రైతుభరోసా అందదు. అందువల్ల గ్రామ సభలు జరిపి వాస్తవ సాగుదారులను నమోదు చేసి వాస్తవ సాగుదారులందరికి రైతు భరోసా వర్తింప చేయాలి. రైతుబందు వచ్చిన తరువాత విత్తన,ఎరువుల సబ్సిడి రద్దు చేశారు.చివరికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటి రుణాలు ఇవ్వడం తగ్గించింది. రైతు భరోసా రాకపోవడం వలన అధిక వడ్డీకి ప్రైవేట్ రుణాలు తెచ్చి వ్యవసాయం చేస్తున్నారు.రైతు భరోసాకు ప్రస్తుతం ఉన్న ఆటంకాలను తొలగించాలి.ఫసల్ బీమాతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా పథకానికి ప్రణాళిక రూపొంచాలి.యాసంగి పంటలుకు సాగు నీటిని వినియోగించుకోవడానికి ప్రభుత్వం జిల్లాల వారీగా నీటి త్రైబందీకి చర్యలు తీసుకోవాలి, ఇవన్నీ మరిచిన ప్రభుత్వం మళ్లీ రైతు భరోసా కోసం రైతులు అప్లికేషన్ పెట్టాలనడం లో ఆంతర్యం ఏమిటని తెలంగాణ రైతు సంఘం ప్రశ్నిస్తుంది.. ఏది ఏమైనా రైతులను ఇబ్బంది పెట్టకుండా వారి అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించి రాష్ట్ర జిడిపిలో రైతే కీలకమని చాటాలని ఇదే "ప్రజాపాలన"కర్తవ్యం అని తెలిపింది.

# స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఈ దేశ మొదటి పంతులమ్మ 193వ జయంతి

**కాప్రా, జనవరి 3 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ కార్యకర్తల సమక్షంలో 3 1 2025 ఈ దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త మాత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కమలానగర్ ఆఫీసులో ఉదయం 11 గంటలకు ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు అధ్యక్షత వహించారు. ముందుగా మాత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి విజ్ఞాన వేత్త, మాజీ ప్రిన్సిపల్ శ్రీమతి పద్మ, సుందరయ్య విజ్ఞాన కేంద్రానికి లైబ్రరీయన్ గా చేసి రిటైర్డ్ అయిన శ్రీమతి శారద లు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అధ్యక్షులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ బాలికల విద్య కొరకు అహర్నిశలు కృషిచేసి, మనువాద దురంతాలను ఎదుర్కొని చదువులు చెప్పిన మాత సావిత్రి భాయి పూలే గొప్ప సామాజిక ఉద్యమకారిణి అని చెప్పారు. సామాజిక మార్పే లక్ష్యంగా పనిచేస్తున్న ఉద్యమ నాయకులు జయరాజు మాట్లాడుతూ.. మాత సావిత్రి భాయి పూలే అతి చిన్న వయసు 9వ ఏటనే మహాత్మ జ్యోతిరావు పూలేతో వివాహం జరిగిందని అన్నారు. జ్యోతిరావు పూలే,సావిత్రిబాయికి చదువు చెప్పటమే కాక ఆమెను ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని చెప్పారు. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకొని బడుగు బలహీన వర్గాల, ఎస్సీ బాలికలకు చదువు చెప్పడం కొరకు పాఠశాలలు కూడా ఏర్పాటు చేసి విద్యను బోధించారని చెప్పారు. ఈ సందర్భంగా బ్రాహ్మణీయ భావజాలం కలిగిన వారు, ఆమెకు అనేకమైన ఆటంకాలు, ఇబ్బందులు పెట్టారని అయినా దీక్షా పట్టుదలతో వాటిని ఎదుర్కొని తన లక్ష్యాలను సాధించారని చెప్పారు. అంతేకాకుండా బ్రాహ్మణ వితంతు మహిళలకు అండగాను, వారి పిల్లలకు ఆదరణ కలిగించే విధంగాను ఆమె కృషి చేశారని చెప్పారు. అనేక సంస్కరణ ఉద్యమాలను నిర్వహించడంతోపాటు తమ ఆచరణ ద్వారానే ముందుకు సాగారని చెప్పారు. ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు ప్రజలకు సేవ చేస్తూనే, తుదకు ఆ వ్యాధితోనే మరణించారని కూడా చెప్పారు. అంతటి ఆదర్శమూర్తి ఆశయాల కనుగుణంగా మనందరం కూడా జీవించాలని అన్నారు. స్ఫూర్తి గ్రూపు సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణ ఆనాటి భౌతిక పరిస్థితులు దాన్ని సరైన తీరులో అర్థం చేసుకొని ప్రజలకు సేవ చేయటంలో ముఖ్యంగా చదువులు చెప్పటంలో ముందున్నారని అన్నారు. సామాజిక ఉద్యమ నాయకులు కోమటి రవి మాట్లాడుతూ ముఖ్యంగా ఆనాటి సమాజానికి బడుగు బలహీన వర్గాలు వెనుకబాటు తనానికి చదువు లేకపోవటమే కారణమని గుర్తించి, దానికోసం బడుగు బలహీన వర్గాలకు చదువు చెప్పటం కొరకు మహాత్మా జ్యోతిరావు పూలే, మాత సావిత్రిబాయి పూలే గొప్ప కృషి చేశారు అన్నారు. స్ఫూర్తి గ్రూప్ నాయకులు జి శివరామకృష్ణ మాట్లాడుతూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలంటే మనందరం మన తోటి వారిని, మన కుటుంబ సభ్యులను చైతన్యపరిచి మూఢనమ్మకాలకు వైపు పోకుండా చైతన్యవంతంగా జీవించాలని, దాని కోసం కృషి చేయాలని చెప్పారు. యువ నాయకులు గిరీష్ మాట్లాడుతూ ఆనాడు బ్రాహ్మణీయ భావజాలం ప్రజలను వెనక్కి నెట్టిందని, నేటికీ దాని యొక్క ప్రభావం ఏదో రూపంలో కనిపిస్తుందని దానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం విద్యాభివృద్ధి కోసం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లైబ్రరీయన్ గా పనిచేసి రిటైర్డ్ అయిన శ్రీమతి శారద గారిని, మహిళా సంఘం నాయకులు గౌస్య గారి చేనేత వస్త్రాలతో గౌరవించడం జరిగింది. మరియు బదిరుల స్కూలు ప్రిన్సిపల్ గా రిటైర్డ్ అయిన శ్రీమతి పద్మ గారిని ఆఫీసు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీమతి శోభ గారు చేనేత వస్త్రాలతో



గౌరవించడం జరిగింది. ఆ సందర్భంగా శారద మాట్లాడుతూ నేటికైనా తెలంగాణ ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని నిర్ణయించటం ఎంతో అభినందనీయమని చెప్పారు. శ్రీమతి పద్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త, ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు, గొప్ప రచయిత కూడా అని అన్నారు. ఆమె రాసిన కవితలను అందరికీ చదివి వినిపించారు. నవతెలంగాణ బాధ్యులు రవి గారు సావిత్రిబాయి పూలే పై అద్భుతమైన పాటను పాడి వినిపించారు. సబికులందరూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడానికి నిర్ణయించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. సభ్యులందరూ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గొడుగు యాదగిరిరావు, కోమటి రవి, శ్రీమన్నారాయణ, గిరీష్, శ్రీనివాసరావు, ఉన్నికృష్ణన్, వి బి ఆచార్యులు, జి శివరామకృష్ణ, జయరాజ్, పద్మ, శారద, గౌస్య, శోభ, చందన్ రాజు, జయ ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# చిట్ట చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే లక్ష్యం

- 6 నెలలలో గోదావరి జలాలతో రెండు పంటలకు సాగు నీరు
- యుద్ధ ప్రాతిపదికన ఎత్తిపోతల పనులను పూర్తి చేయాలి



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందించి నియోజకవర్గాన్ని సస్య శ్యామలం చేయడమే ఏకైక లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నానని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా హన్మకొండ కనకదుర్గ కాలనిలోని ఎమ్మెల్యే నివాసంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఎత్తిపోతల పనులను వేగవంతం చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్లోగా ఎగువ ప్రాంతాల్లోని గ్రామాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 104 కోట్లతో మల్లన్నగండి రిజర్వాయర్ పై మూడు లిఫ్ట్ లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఇటీవల చర్యలు చేపట్టిందని ఇందులో మూడు లిఫ్ట్ లను ఏర్పాటు చేసి 6600 ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించడంతో పాటు, చెరువులను నింపేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబందించిన పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్-2 పనులను ప్రారంభించి హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని గుండ్లసాగరం, సోడషపల్లి తదితర గ్రామాలకు సాగు నీరందిస్తున్నామని, వారం రోజుల్లోనే లిఫ్ట్-1, లిఫ్ట్ -3 పైప్ లైన్, పంప్ హౌస్ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ లిఫ్ట్ ల ద్వారా చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి, మల్కాపూర్, నష్కల్, వంగాలపల్లి ధర్మసాగర్ మండలంలోని పీచర, వేలేరు, మద్దెలగూడెం, మల్లికుదుర్ల గ్రామాల రైతాంగానికి రెండు పంటలకు సాగునీరందుతుందని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఈఈలు ప్రవీన్, సీతారాం, డీఈలు శ్రీకాంత్, కృష్ణప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఏజన్సీలు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమ ఫలాలు... ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తాను

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. లక్ష్మీంపూర్, నైన్ పాక, జూకల్ గ్రామాలల్లో ఈజీఎస్ నిధులతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. చింతకుంటరామయ్యపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. , తిరుమలాపూర్ గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిట్యాల మండల కేంద్రంలో కొత్తగా నిర్మించిన పశు వైద్యశాలను ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 12 మంది కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు రూ.12,01,392/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులుకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి. మార్కెట్ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యం. మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య. మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ.యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్. టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్. నాయకులు ఆరేపల్లి మల్లయ్య. పుల్లూరి సతీష్. గుండ రవీందర్. పువ్వాటి పూర్ణచంద్రావు.రాజ్ మహమ్మద్. చిలకల రాజకోమురు. బీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్.బుర్ర మల్లేష్ గౌడ్. గుర్రం తిరుపతి. చిలుముల రాజమౌళి. గంగాధరి రవీందర్. అల్లం రాజు. నరసింహారాములు. శనిగరపు మొగిలి. మండల అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం అహర్నిశలు కృషి చేసిన
# మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి ఫూలే










● వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళల అభ్యున్నతి కోసం, వారి సాధికారత కోసం, విద్యతోనే వనితకు విముక్తి అని చెప్పి, మహిళా లోకాన్ని అక్షరాజ్ఞానం వైపు నడిపించిన సంఘ సంస్కర్త, కవయిత్రి సావిత్రిబాయి పూలే అని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని హనుమకొండ బార్ అసోసియేషన్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 194 జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్, మాతంగి రమేష్, న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు సావిత్రి భాయ్ చిత్రపటానికి పూలమాల చేసి నివాళులర్పించారు. అనంతరం జీవన్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని, భోజనాలను గుర్తించినందుకు ప్రభుత్వానికి సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద లాంటి సమస్త హక్కులు నిరాకరించబడిన సమాజంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను ఎదిరించి, విధి నిర్వహణ విషయంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని నిలిచి, గెలిచారు. కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించి, విద్యా ఉద్యమాన్ని ప్రారంభించిన ఆమె వయసు కేవలం 18 ఏళ్లు మాత్రమే అని, జీవిత కాలం మొత్తంలో 52 పాఠశాలను ప్రారంభించారు. అయితే ఈ క్రమంలో ఆమె ఆధిపత్య భావజాలం గల వారి నుండి అనేక దాడులు, అవమానాలను ఎదుర్కొన్నదన్నారు. ఈ నేపథ్యంలో చివరికి 1849 లో భర్తతో కలిసి గృహ బహిష్కరణకు గురి కావలసి వచ్చిందని, స్త్రీ, పురుషులు కులమతాలకు అతీతంగా విద్య నభ్యసించడం సహజమైన హక్కు అని, అందుకే అందరూ చదవాలి, అందరూ సమానంగా బతకాలి అని, అనునిత్యం తపించిన సామాజిక విప్లవమూర్తి సావిత్రి బాయి అని,సావిత్రీ బాయి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు మాత్రమే కాకుండా గొప్ప రచయిత్రి. 1854లో కావ్య పూలే అనే ఒక కవితా సంపుటి రచించారు. అభంగ్ అనే రచన ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉండేదని, సూటిగా, సరళంగా, ప్రకృతి వర్ణన, జానపద కళలు ప్రతిబింబించే కావ్య రచనలు చేశారామె అని అన్నారు. ఆమె ఆదర్శాలను నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని మెరుగైన సమాజ నిర్మాణంలో మనవంతు కృషి చేద్దామని అన్నారు. హనుమకొండ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాడే రమేష్, ఉపాధ్యక్షులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం.సావిత్రీ భాయి పూలే జయంతి సందర్భంగా భాసిత్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను బీసీ ఇంటలెక్టువల్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ అబిద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్టువల్స్ నాయకులు Dr. రమేష్ కూరపాటి మాట్లాడుతూ.. 1821 లో జన్మించిన సావిత్రీ భాయి పూలే తన చిన్నతనం లోనే పెళ్ళి అయిన కూడా తన భర్త అందించిన ప్రోద్బలంతో చదువుకొని భారత దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయుని గా అనేక ఆటు పోటులను ఎదుర్కొని ఇతర మహిళలకు ఆదర్శంగా నిలిచింది అన్నారు. జ్యోతిరావు పూలే కూడా మహిళల చదువు ప్రాధాన్యతను గుర్తించి సమాజము నుండి ఎంత వ్యతిరేకత వచ్చినా కూడా తన భార్యకు పూర్తి మద్దతు ఇచ్చారు. ప్రస్తుత కాలంలో ఎన్నో ఆదునిక సౌకర్యాలున్న సమాజంలో అమ్మాయిలు ఉన్నత చదువులు చదివి గొప్ప వారై ఉద్యోగాలు చేయాలన్నారు. మరొక వక్త Dr. K. వీరస్వామి, రాజనీతి శాస్త్రం ఉపన్యాసకులు మాట్లాడుతూ ఎనుకటి కాలంలో ఆడవాళ్ళకు చదువు అవసరం లేదని భావించే వారు. కాని నేడు తల్లిదండ్రులు అమ్మాయిలను ప్రోత్సహిస్తూ బడికి పంపుతున్నారు. కాబట్టి అమ్మాయిలంతా సావిత్రీ భాయిని ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకొని క్రమశిక్షణతో అన్ని




రంగాల్లో ఆరితేరి తమను కన్న తల్లి తండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. అబ్బాయిలు అమ్మాయిలను గౌరవించి వారికి తగు ప్రోత్సాహం ఇస్తే చాలా మంచిదని చెప్పుతూ సావిత్రీ భాయి కి మనమిచ్చే గౌరవం ఇదేనని పేర్కొన్నారు. స్త్రీ, పురుష పరస్పర సహాయ సహకారాలతోటే సమాజం ప్రశాంతంగా ఉంటుంది అని ముందడుగు వేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా నాయకురాలు శ్రీమతి దేవిక చక్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ప్రతి పురుషుని అభివృద్ధి వెనుక ఒక స్త్రీ ఉన్నట్టే ప్రతి స్త్రీ అభివృద్ధి వెనుక కూడా ఒక పురుషుని సహకారం తప్పక ఉంటుంది. అందుకు సాక్ష్యం మహాత్మ జ్యోతిభా పూలే యొక్క సహకారం లేకుంటే సావిత్రీ భాయి పూలే ఇంతటి గొప్ప చరిత్ర కలిగిన వారు కాకపోయేది అనేది సత్యం. కాబట్టి స్త్రీ, పురుషులు ఇద్దరూ కలిసి మెలిసి అన్ని రంగాల్లో పని చేస్తే



అభివృద్ధి తొందరగా అయిపోతుంది అని పేర్కొన్నారు. మరొక వక్త శ్రీ దారం జనార్ధన్ మాట్లాడుతూ స్త్రీలు లేనిదే పురుషులు లేరు పురుషులు లేనిదే స్త్రీలు లేరు. కాబట్టి ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే ధోరణి విడనాడి అందరం కలిసి మెలిసి ఉంటే సమాజం చక్కగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాద్యాయులైన శ్రీమతులు సువర్ణ, శమంతకమణి, రాణి, రాధిక మొదలగు ఎనిమిది మంది ని శాలువాలు, బొకే లతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమ సమన్వయకులుగా శ్రీ పరమేశ్వర్ సార్ వ్యవహరించారు. ఉపాద్యాయులు రవి, జనార్ధనరెడ్డి, మరియు ఇతర ట్రైనీ ఉపాద్యాయులు విద్యార్థుల అనెక మంది పాల్గొన్నారు. పాల్గొన్న విద్యార్థులు ఆంగ్లంలో సావిత్రీ భాయి జీవిత చరిత్రను చక్కగా వివరిస్తూ మాట్లాడారు. పాటలతో అలరించారు. చివరగా రవి సార్ వందన సమర్పణ చేశారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తోంది

● తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అభ్యున్నతి కోసం పెద్దపీటవేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం చైర్మన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రెండు లక్షల రుణమాఫీ సన్నాలకు 500 బోనసు రైతు భరోసా పంట నష్టపరిహారం మట్టి పరీక్షలు ఇలా అనేక రకాలుగా వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడుతుందని, వ్యవసాయంపై మంచి పట్టు అనుభవమున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మనకు వరం అని, ఆయన 200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ చేస్తున్నారని, ప్రతి రైతు ఈ పంట వైపు మొగ్గు చూపాలని, జనగామ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ కు అనువైన భూములు ఉన్నాయి. మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నాడు ప్రాజెక్టులో కాలువల నిర్మాణంతోనే ఈ ప్రాంతం ప్రస్తుతం సస్యశ్యామలం చేశారన్నారు. 100% సరిగా మారి సాగు జరుగుతుంది.. అంటే ఆ మహానేత చలవే.., రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలి. మూడేళ్లు వరుసగా వరి పంట సాగు చేస్తే నేల చౌడుగా మారుతుంది దిగుబడులు కూడా పెరుగుతాయి. వరి సాగు చేయడం వల్ల రైతుకు మిగిలే లాభం తక్కువే ఆయిల్ ఫామ్ వేరుసెనుగా ఇతర ఆరు తాటి పంటల వైపు మొగ్గుచూపితే అధిక లాభాలు ఆర్జించే అవకాశం ఉంటుంది. ఆయిల్ ఫామ్ పంట సాగు సమయంలో కోతులు అడవి పందుల బెడద ఉండదు. ఇక్కడ ఎవరికీ అందించే సాగునీరు మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ కు అందించే అవకాశం ఉంటుంది.ఆయిల్ ఫామ్ పంట సాగులో అంతర్ పంటగా అనేక పంటలను వేసుకునే అవకాశం ఉంటుంది అంతర్ పంటలపై వచ్చే లాభాలతో ఆయిల్



ఫామ్ సాగు చేసుకుని దానిపై వచ్చే లాభాన్ని వెనుకేసుకోవచ్చు. ప్రస్తుతం అనేక దేశాల నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నాము రైతులకు ఎలాంటి బెంగ లేదు ఎంత సాగు చేసినా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి.జనగామ నీళ్లల్లో ఆయిల్ ఫామ్ సాగు 21 శాతం దిగుబడి వస్తుంది.ఆయిల్ ఫామ్ సాగుపై కొన్ని రైతు సంఘాలు పక్కదోలు పట్టించే పరిస్థితి ఉంది గత విఆర్ఎస్ ప్రభుత్వ సమయంలో కొన్ని ప్రైవేటు కంపెనీలకు అనుమతులు ఇచ్చారు వారు ప్రభుత్వ ఆయిల్ ఫెడ్ మార్కెట్లు దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే ఓసి, బీసీ రైతులకు డ్రిప్పు కోసం 80 శాతం ఎస్సీ ఎస్టీలకు 100% సబ్సిడీ ఇస్తున్నాం.ఎకరా సాగుకు మెయింటనెన్స్ కింద 4500 మొక్కకు 25 రూపాయలు తోపాటు మూడేళ్ల పాటు తామే పర్యవేక్షణ చేస్తున్నాం.వ్యవసాయ క్షేత్రం నుంచి ఆయిల్ ఫామ్ కలెక్షన్ సెంటర్లకు తీసుకువచ్చే సమయంలో ట్రాన్స్పోర్ట్ సైతం ఆయిల్ పెట్టందిస్తుంది. ఆయిల్ ఫుడ్ ప్రస్తుతం 12.5% ప్రాఫిట్ లో ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ఆయిల్ పేద్దు మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు 356 కోట్ల నిధులను విడుదల చేసింది. త్వరలో ప్రతి జిల్లాలో విజయ ఆయిల్ అమ్మకాల కోసం ప్రత్యేక భవనము సేల్స్ కౌంటర్లను ఏర్పాటు చేస్తాం. ఆయిల్ ఫార్



మొక్కలు ఇచ్చే సమయంలో కల్లి మొక్కలు వస్తే అందుకు సంబంధించి తామే రీప్లేస్మెంట్ చేస్తామని, జనగామ మండలం సిద్దంకి గ్రామంలో ఉన్న 65 ఎకరాలకు సంబంధించి ఆయిల్ షెడ్డు తీసుకొని అందులో నరసరి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము ఉమ్మడి జిల్లాలోని ఇది అతి పెద్ద ప్రాసెసింగ్ సెంటర్ అవుతుంది ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉంది మూడు నెలల్లో పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పెంబర్తి జంక్షన్ వద్ద 32 ఎకరాల్లో ఉన్న నర్సరీని చంపకిల్స్ కు తరలించే ప్రయత్నం చేస్తున్నం అక్కడ రెండెకరాల కేటాయించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాకు నేడు హైకోర్టు జస్టిస్ రాక...



**కరీంనగర్, జనవరి 03 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర హై కోర్టు జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్ శనివారం సాయంత్రం కరీంనగర్కు రానున్నారు. బొమ్మకల్లో ఆదివారం జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొననున్నారు. తదనంతరం హైదరాబాద్కు బయలుదేరి వెళ్లనున్నారు.

## ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 03(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండల కేంద్రంలో శుక్రవారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళ ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు కే.రామయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి సేవలను కొనియాడుతూ మహిళలను ఏ విధంగా చైతన్య పరిచిందో, మహిళలకు విద్య ఎంత అవసరమో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి చేస్తా..!

● మంథనిలో పీజీ కాలేజీకి ఏర్పాటు కృషి చేస్తా..! ● ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలిపి గెలిపించండి ● ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి



**మంథని, జనవరి 03(పీసీడబ్ల్యూ న్యూస్):**నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు కృషి చేస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని ఎస్ఎల్బి గార్డెన్లో మంథని నియోజకవర్గం స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరారు. ఎమ్మెల్సీగా ఎన్నికైతే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల బలోపేతానికి,ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని, జాబ్ క్యాలెండర్ ద్వారా ఎక్కువ ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానన్నారు. అలాగే మంతినిలో పీజీ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, పట్టబద్రుల విద్యార్థులు, పలువురు నేతలు పాల్గొన్నారు.

## ఆనంద్ గిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ

**గంగాధర, జనవరి 3(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో ఆనందగిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఈరోజు అయ్యప్పఆలయ ధర్మకర్తలు శ్రీరామ్ శ్వేత – మధుకర్ మా ఇంటి మహాలక్ష్మి చేతుల మీదుగా మహా పడిపూజ ఘనముగా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులు వెంకటేశ్వర శర్మ,చంద్రమౌళి గురు స్వామి,రాజేంద్ర నంబూద్రి గురు స్వామి, ( కేరళా) జీకే గురు స్వామి, వివేక్ కుమార్ మరియు శుక్ల పూజారి పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించి అల్పాహారం చేసినారు.

